# నీ సుఖమే నే కోరుకున్నా!

-శ్రీమతి ఎన్.హరిప్రియ

**ఆ**ఫీస్‌కి ఆలస్యమైపోయిందన్న కంగారుతో భుజాని కున్న చిన్న బ్యాగ్‌ను హడావుడిగా తీసేస్తూనే తన టేబుల్ దగ్గరికి చేరుకుంది పి.ఏ. పావని.

అప్పటికే మేనేజర్ వికాస్ తన సీట్లో సెటిలై ఆమె కోసమే ఎదురు చూస్తున్నాడు.

రోజూ ఆమె పర్‌ఫెక్ట్‌లీ కరెక్ట్ కానీ... ఎప్పుడో చాలా అరుదుగా ఇలా... తలెత్తి ఆమె ముఖాన్నే దీక్షగా చూశాడు.

తలంటిన వత్తయిన పొడవాటి జుట్టుని హడావుడిగా ఎగదువ్వి రబ్బరు బ్యాండ్ పెట్టింది.

కళ్ళు కాంతివంతం చేసి తన పరిస్థితిన కప్పి పుచ్చాలని ఆమె చేసే ప్రయత్నం వృధా అన్నట్లు ఎర్రబడి బాగా వాచి ఏడ్చిన గుర్తు స్పష్టంగా కనిపిస్తోంది.

ఆమె పరిస్థితి ఏమాత్రం శోభస్కరంగా లేనట్లు ముఖమే చెప్తోంది. ఎవరో మేధావి అన్నట్లు...

"ముఖమే ఒక పుస్తకం. దానిలో నుండి ఎన్నో విషయాలు పసిగట్టవచ్చు"ట.

అంతే... ఈరోజు కూడా?!....

అమె విషయాలు అంతకు ముందునుండే తెలిసి ఉండటంవలన పరీక్షగా చూస్తున్నాడే గాని పలకరించ లేకపోయాడు.

ముంజేతుల మీద గాజులు పగిలిన గాట్లు! ఆ పైన ఉబ్బిన వాతలు! ఆ ఇల్లాలు భర్త చేతుల్లో రోజూ అనుభవించే నరకం ఆ చుట్టు పక్కల వాళ్ళకూ, ఆమె పనిచేసే ఆఫీస్‌లో అందరికీ తెలుసు....

తననే చూస్తున్నాడని గమనించిన పావని కావాలని అతని చూపులో చూపు కలిపి నవ్వు తెచ్చిపెట్టుకుంటూ పెదవి కదిలించబోయింది.

తన ప్రయత్నం విఫలమైనట్లు వికాస్‌కి నవ్వే రాలేదు. చేతులు, చేతలు అబద్ధం చెప్పవచ్చు. కానీ ముఖం, చూపులు అబద్ధం చెప్పలేవు. తనను తానే సర్దుకుని కూర్చుంది.

"అతనితో అంతలేసి బాధలు పడకపోతే శుభ్రంగా మొగుణ్ణి వదిలి పారెయ్య రాదూ" అనీ.

"ఆలోచించు పావనీ! మీ ఇద్దరు పిల్లల్ని పోషించుకునే శక్తి నీకుందిగా! ఇలా అయితే ఈ మగజాతికి ఎప్పుడు బుద్ధి చెప్పగలమే?" అంటూ ఆత్మీయులు హెచ్చరిస్తున్నా పావని మాట్లాడదు.

చాలాసార్లు ఆమెకీ అలాంటి ఊహ వస్తుంది. కానీ అది క్షణికం.

ఎన్నివందల సార్లో తన భర్త మహీధర్‌తో విడిపోయి బ్రతకడాన్ని ఊహించుకుందామని ప్రయత్నించింది.

ఊహల్లో కూడా... చుట్టూ అసహన వాతావరణం! ఎక్కడో అగాధాల్లోకి జారిపడిన భ్రాంతి!

ఎన్నోసార్లు తనకు తాను ధైర్యం చెప్పుకుని హిప్నటైజ్ చేసుకుందామనుకున్నా జరగలేదాపని.

దానికి కారణం తన సబ్ కాన్షియస్‌లో అలాంటి పరిస్థితి తెచ్చుకోటానికి తనకే తెలీని ఏదో వ్యతిరేకత ఉండి ఉండాలని తన నమ్మకం. అదొక్కటే కాదు. కొట్టి నప్పుడెప్పుడైనా పంతానికిపోయి ముఖం తప్పించితే... ఆ ఒంటరి తనం పెనుభూతంగా భయపెట్టేది.

అలాంటిది?... శాశ్వతంగా...

అతన్ని వదిలి ఉండటమంటే...

అసలు ఏ మనిషైనా మంచో చెడో ఆచరణలో పెట్టాలంటే దానిపట్ల ఆ మనిషికి అణువంతైనా ఇష్టమో నమ్మకమో ఉండితీరాలి. అలాంటి రూపు కట్టలేని భావనలు రూపం పోసుకుని బలం పుంజుకోవటం లేదు మరి!

కానీ... ఆమె పరిస్థితికి ఆఫీసర్ దగ్గర్నుండి ప్యూన్ దాకా సానుభూతి ఉన్నవారే!

పిల్లలు పసివాళ్ళు. అంత అవగాహనా లేదు. అంత వయసూ లేదు.

భర్త తాలూకు ఆస్తీ, హోదా ఇవన్నీ స్త్రీ పరిస్థితికి గౌరవం ఆపాదించి గలిగేవే అయినా వీళ్ళని నిలబెట్టి బ్రతికించటానికి గుప్పెడు ఓదార్పూ, పిడికెడు సానుభూతీ కూడా కావాలి.

తను జాబ్‌చేసి అతన్ని బ్రతికిస్తున్నా భర్త పౌరుషానికీ, ఆవేశానికీ, కోపానికీ, రోషానికీ ఏకైక బలి పశువు ఆమె.

పెళ్ళిలో, అప్పగింతలలో కళ్ళనీళ్ళు పెట్టుకున్న ఏ వ్యక్తిగానీ, బంధువుగానీ ఇప్పటి ఆమె పరిస్థితికి కారణం అడగరు. అతని పరిస్థితికి కారణం అతని భాషలో మగతనం.

అది సంఘం తేలిగ్గా అర్థం చేసుకోగలదు. ఆమె స్థితికి మాత్రం కారణం ఖర్మ, అనుభవించక తప్పదు" ఇది సమాజం చెప్పే తీర్పు!

పావని సంసారంలో పెద్ద ఊబి!

అతడిలో తడిలేని కరకుదనం!

కన్నీళ్ళు కార్చేలా హింసించి ఆమె కార్చే కన్నీళ్ళు మింగి కడుపునింపుకోవటం అతని హాబీ!

ఒకవేళ అతను హింసించినా గడ్డకట్టి కన్నీళ్ళు కారక తృప్తి కలగనప్పుడు ఇద్దరి బిడ్డల్నీ హింసించి తృప్తిపడటం అతని అలవాటు.

అది ఆమె బలహీనత అని అతనికి బాగా తెలిసే ఆ ఆయుధాన్నిఆమె మీద ప్రయోగిస్తాడు.

ఆమె సంపాదించక తప్పని పరిస్థితి.

అతడామెను హింసించి, అవమానించి...

ఈ మధ్య హింసల్లో కూడా చిత్ర విచిత్ర పద్ధతులు కనిపెట్టాడు. అయినా సాధారణ ఆడదానిలా పోట్లాడీ, ఏడ్చీ, అలిగీ కాపీనం ప్రదర్శించదు. నెమ్మదిగా, మౌనంగా భరిస్తూ ఉంటుంది.

"[illegible], ని ఓర్పు, నీ సహనం అతనిలో మరింత కసి రేపుతుందేమో పావనీ?! ఆలోచించి ఓసారి ఎదిరించి చూడు" అని గానీ...

"ఇలాంటి శాడిస్ట్ లాంటి మొగుడు లేకపోతేనేం?" అని ఆమెలోతు బాగా తెలిసిన ఎవరైనా స్నేహితులు సలహా ఇచ్చినా గానీ.

"ఆయన మొదట్లో చాలా మంచివారు. ఇప్పుడే ఇలా అయిపోయారు." అంటూ సమర్థిస్తుందే గానీ నిందించదు.

'ఆమె లోకానికి అతనుకేంద్ర బిందువు!' అన్నదే



ఆమె ధ్యేయం.

"తప్పంతా నీలోనే ఉన్నట్లుందే. నువ్వనేది ఎలా ఉందంటే 'ఇది ఆడదానిగా నేను తెచ్చిపెట్టుకున్న దాస్యం. దీన్ని దాటటం నాకే ఇష్టంలేదు.' అన్నట్లు అతనిలో ఏదో కాంప్లెక్స్ రేపి తెలీకుండానే అతనిలోని పైశాచికత్వాన్ని ట్యూన్ చేస్తున్నట్లున్నావ్." ఎవరైనా సాహసించి మందలింపుగా అన్నా-

"అదేమో తెలీదు! ఈ జీవితాన్ని ఇలా కాక ఆయన లేని మరొక రకంగా ఎలా బ్రతకాలో, ఎలా ఆలోచించాలో కూడా అర్థం కావటంలేదు." అంటుంది కూడా.

వికాస్‌కి పావనితో పరిచయం ఆఫీస్‌తో ముడిపడింది కాదు. చదువుకునే రోజుల్నుండీ బాగా తెలుసు.

వికాస్ అంతరాంతాల్లో పావనిని జీవిత భాగస్వామిగా స్వీకరించాలని ఉన్నా అంతస్తులు అడ్డు గోడలుగా నిలిచాయి.

సంస్కారం అడ్డుపడి తనలోనే నిక్షిప్తం చేసుకున్నాడా కోరికని. తల్లిదండ్రుల్ని ఎదిరించలేని పరిస్థితి!

యాదృచ్ఛికంగా తన ఉద్యోగం, పావని మెట్టినూరు అందులోనూ ఆమె తనకే పి.ఏ. కావటం... అదే అదృష్టంగా భావించి వివాహ ప్రసక్తి కూడా మానుకున్నాడు.

ఆమెను చూస్తూనే జీవితాన్ని గడిపెయ్యగలడు అది చాలు తనకి! తను కోరుకున్నది ఆమె సుఖ సంతోషాల మాత్రమే.

కానీ... రోజులు గడిచే కొద్దీ ఆమె జీవితం, జీవ విధానం తెలిసీ తల్లడిల్లి పోతున్నాడు. అన్నీ తెలిసి ఏ చెయ్యలేని అశక్తత! ఇన్నాళ్ళూ అదే అయినా ఇకముం అలా కాకూడదు.

పావని సుఖం కోసం, సంతోషం కోసం ఏదో చెయ్యా ఏమైనా చెయ్యాలి! చేసి తీరాలి! ఇదీ అతని సంకల్ప

'నా పరిస్థితి ఇదీ' అని ఆమె ఒక్కనాడు కూ చెప్పకపోయినా తనే చొరవతీసుకో దలిచాడు.


"పావనీ!"

చివ్వున తలెత్తి చూచింది.

"నీ స్వవిషయాల్లో జోక్యం చేసుకుంటున్నా మరోలా అనుకోవద్దు. అఫ్‌కోర్స్! నేనిప్పుడు నీపై అధికార మాట్లాడటంలేదు. జస్ట్ ఫ్రెండ్లీ - అంతే! అందుకే... వ్యక్తి గతంలోకి తొంగిచూస్తున్నాను."

"చెప్పండి." విభ్రమంగా చూస్తూ అంది.

## యువ సామ్రాట్ సమాధానం



దక్షిణాదిన తమ తమ బాషాచిత్రాల్లో నెంబర్‌వన్ హీరోలయి ఉండి కూడా హిందీ ఫీల్డులోకి ఎందుకు ఎంటరయినట్టు? పేరు కోసమా? డబ్బు కోసమా? అత్యాశ కోసమా? అన్న ప్రశ్నకు యువసామ్రాట్ నాగార్జున సమాధానం ఇలా ఉంది.

"కొత్త కొత్త ఆలోచనలతో, ప్రయోగాలు చేయటం అంటే నాకు చాలా ఇష్టం. అందుకే హిందీ చిత్రాల్లో నటిస్తున్నా." అన్నారు.

-రాజీ

"మీవారి మీద నీకెంతో ప్రేముందని నాకు తెలుసు. ఆయన్ని విడిచి నువ్వు బ్రతకలేవనీ నాకు తెలుసు. అందుకే మీవారిని వదిలెయ్యమనీ, వదలి వెళ్ళిపొమ్మనీ నేను నీలో విరక్తినీ వియోగాన్నీ పెంచను. నీ క్షేమం కోరి ఒక సలహా ఇవ్వాలనుకుంటున్నాను. మనసును కట్టేసుకుని కొన్నాళ్ళు అతనికి దూరంగా ఉండిచూడు అప్పుడు నీవేమిటో అతనికి బాగా అర్థమౌతుంది."

వివేకులకూ, విచక్షణా జ్ఞానులకూ ఎక్కువ ప్రసంగాలతో అవసరం ఉండదేమో! అందులోనూ మనసును ఒప్పించగలిగే శక్తి అవతలి మనిషికి ఉంటే! అదే కాదు. కొందరు కొన్ని క్షణాల్లో మాట్లాడే మాటలు శక్తివంతమైన మంత్రాక్షరాలుగా, వినిపిస్తాయేమో.

ఆమెలో ఆలోచన అయస్కాంతంలా వ్యాపిస్తోంది.

వికాస్ దాన్నే అవకాశంగా తీసుకున్నాడు.

"ఇవి కాకుండా వేరే ఏమైనా చెయ్యగలవేమో ఆలోచించు పావనీ!"

"అంటే?" అర్థం కానట్లు అన్నది.

"అదే... దెబ్బలు తినటం, వంచింపబడటం, అమానుషా లన్నిటినీ భరించటం... 'మా ఆయన్ని ప్రేమిస్తున్నాను' అంటూ ఆత్మను చంపుకోవటం... ఇవి కాక ఇంకేం చెయ్యగలవో ఆలోచించు" అంటూ ఆమె ఆలోచనను ఎగదోశాడు.

"ఆలోచిస్తాను." అంటూ ఆలోచించటంలో మునిగింది.

దీనివల్ల జరిగేదేమో తెలీదు గానీ కొంత సేపావిడ జీవితం మరొక కొత్త ప్రపంచంలోకి తొంగిచూడటం జరిగింది.

అదృష్టమేమిటంటే ఆ కాసేపూ ఆ ప్రపంచంలో ఎదగటానికి కావలసిన వాతావరణం, మనో నిబ్బరం వికాస్ వల్ల ఏర్పడ్డాయి.

ఆ కాసేపు కష్టాలు లేకపోతే తోచని స్థితిని దాటింది అది గమనించాడు వికాస్.

"మరి కొంచెం దూరం వెళ్ళి ఆలోచించు... ఈ విషయాల పరిధి దాటి ఇంకేం ఆలోచించగలవో ప్రయత్నించు" మరో ఆలోచనా బీజం వేస్తూ అన్నాడు.

మనిషిలో కనపడని మార్పులు ఆమెలో వ్యక్తిని ప్రభావితం చేస్తూంటే కనపడే మార్పు ఆమెతో చురుకుదనం గమనిస్తున్నాడు. కాసేపయ్యాక...

"నువ్వూ ఆలోచిస్తున్నావు. నీలో చాలా పెద్ద మార్పు వస్తోంది." అన్నాడు.

"ఔను. ఆలోచించటం నేర్చుకుంటున్నాను."

ఆ మాట ఆమె పరధ్యానంగా అన్నదో స్పృహలో ఉండే అన్నదో తెలీదు గానీ వికాస్ అంతరంగాన్ని కదిపి కుదిపి ఆనంద తరంగాల్లో ముంచేసింది. ఆ అవకాశాన్ని వికాస్ జారవిడుచు కోదలచలేదు. పావని తన ఆలోచనా పరిధి దగ్గర ఎక్కడో కలుసుకుంటూంది!

"నీ ట్రాన్స్‌ఫర్‌కి నేను ఏర్పాటు చేస్తాను పావనీ."

+ + +

ఒకప్పుడు భయాలతో బ్రతకడానికి అలవాటు పడ్డ పావని ఇప్పుడు తనను తాను పెంచుకుంటూ, ఎదుగుతూ బ్రతుకుతోంది. తనను తాను రక్షించుకుంటూ చీకటి ఆలోచనలకు వెలుతురు మెట్లు కట్టుకుంటోంది.

రేపు పుట్టబోయే శిశువును గురించి గానీ, నిన్న నశించిపోయిన మనిషిని గురించి గానీ ఆలోచించకుండా కేవలం 'వర్తమానం' మీదే దృష్టి నిలిపితే చాలా దౌర్భాగ్యపు చరిత్రలకు పునాదులు పడవేమో!

పావని తనను తాను, తద్వారా తన చిన్ని ప్రపంచాన్నీ రక్షించుకోవటం నేర్చుకుంది.

తనుకోరుకున్నది ఆమె సుఖాన్నీ. ఆమెను ఎలాగైనా సుఖపెట్టాలనీ, ఎలాగైనా సుఖపడేలా చెయ్యాలనీ, అది మరో రూపం దాల్చకముందే-

ఈ విషయాలకి చాలా దగ్గరలో...ఆమె జీవితంలో ఒక మహాద్భుతం జరిగి ఆమె కోరుకున్న వెలుగు రేఖలు విరజిమ్మాయి.

ఆమె భర్తకి ఒక విషయం అర్థమైంది...


"మనిషికి జీవితావసరాలకంటే ముఖ్యమైంది మనిషికి తోడు చాలా అవసర"మనీ.

అందుకే రాకెట్‌లా ఆమె ముందు వాలాడు!

పావని కృతజ్ఞతతో తనకు ఆ విషయం గురించి రాసిన లెటర్ చదివి-ఆనందంగా నిట్టూరుస్తూ మనసులోని 'కోరికని' అణుచుకున్నాడు వికాస్.

ఎలాగైనా ఆమె సుఖపడటమేగా తను కోరుకున్నది?

-శ్రీమతి ఎన్.హరిప్రియ
శ్రీరామా రైస్ మిల్లు
స్టువార్ట్ పురం,
బాపట్ల తాలూకా.
గుంటూరు - జిల్లా




కె. శ్రీనివాస్, మల్లారం (పోస్టు), మాల్హర్ (మం) - 505 184, కరీంనగర్ జిల్లా.